# ఆధునిక వేదం

## సత్యమేవ జయతే



అభిషేక్

Copyright © 2021, Gali Brahmanayudu
All rights reserved.

No part of this publication may be reproduced or transmitted in any form or by any means, electronic or mechanical, including photocopy, recording or any information storage and retrieval system now known or to be invented, without permission in writing from the publisher, except by a reviewer who wishes to quote brief passages in connection with a review written for inclusion in a magazine, newspaper or broadcast.

Published in India by Prowess Publishing,
YRK Towers, Thadikara Swamy Koil St, Alandur,
Chennai, Tamil Nadu 600016

ISBN: 978-1-5457-5742-0

Library of Congress Cataloging in Publication

# దేవుడు

## 1. సత్యం, అసత్యం, నిజం, అబద్ధం, జ్ఞానం, విజ్ఞానం, ధర్మం, సిద్ధాంతం.

1. కాలాలను బట్టి, ప్రాంతాలను బట్టి, పరిస్థితులను బట్టి మారని ఆలోచనే – సత్యం.
2. సత్యం ఒకరిని జీవింప చేస్తే చాలు.
   ఒక సత్యాన్ని జీవింప చేస్తే చాలు.
3. అసత్యాలతో కొనసాగేది చీకటి జీవితం.
   సత్యాలతో కొనసాగేది వెలుగు జీవితం.
4. తమకు తెలిసినదే సత్యము అనుకునేవారు అల్పులు.
   సత్యాన్ని తెలుసుకొన్న వారు ధన్యులు.
5. కొందరికి మాత్రమే వర్తించేది సత్యం కాదు.
   సత్యం కొందరికే వర్తించేది కాదు.
6. సత్యాన్ని అంగీకరించే వారి జీవితం ఆనందంగా ఉంటుంది.
   సత్యాన్ని పాటించే వారి జీవితం గొప్పగా కూడా ఉంటుంది.
7. సత్యం అనేది ఒక మనిషికి పుట్టుకతో వచ్చేది కాదు, తెలిసేది కాదు.
   మనిషే ఏదో ఒక దశలో సత్యాన్ని తెలుసుకోవాలి.
8. సత్యానికి లోబడక పోవడం, తిరస్కరించడం, విరుద్ధంగా ప్రవర్తించడం పాపం యొక్క లక్షణాలు.
9. సత్య మార్గంలో నడవడం అంటే సత్యమైన వాటిని తెలుసుకుని, వాటికి లోబడి, వాటిని అనుసరించడం.
10. సత్యం ఒక వ్యక్తిని స్వతంత్రునిగా, పవిత్రునిగానూ, నీతిమంతుని గానూ మార్చగలదు.

11. సత్యాన్ని తెలుసుకున్న వారు మేల్కొన్న వారితో సమానం.
సత్యాన్ని తెలుసుకోని వారు నిద్రిస్తున్న వారితో సమానం.
12. ఒక గ్రంథం సత్యాన్ని కలిగి ఉండకపోతే అది ఎప్పటికీ పవిత్ర గ్రంథం కాలేదు. అలాగే దేవునికి సంబంధించినది కాదు.
13. సత్యానికి అతీతంగా బతికేవారు దేవునికి చెందిన వారు కారు.
14. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లను ఇవ్వగలిగినవి -
1. సత్యం 2. ఆత్మ
15. ప్రతి బంధకాన్ని ఛేదించగలిగినది - సత్యం.
16. ఎప్పటికీ మూఢనమ్మకం కానిది - సత్యం.
17. సత్యం లేనిచోట శాంతి, సమాధానం ఉండదు.
18. సత్యాన్ని బట్టి మనిషికి విలువ వస్తుంది. అంతేకానీ మనిషిని బట్టి సత్యానికి విలువ రాదు.
19. సత్యాన్ని తెలుసుకుంటే అసత్యం కూడా తెలుస్తుంది.
20. అజ్ఞానం వలన, అవకాశవాదం వలన అసత్యాలు తయారవుతాయి.
21. సత్యానికి అతీతంగా బతికే వారికి సత్యం నచ్చదు.
22. అసత్యాన్ని నమ్మి, సత్యాన్ని అసత్యంగా భావించేవారు - అజ్ఞానులు, మూర్ఖులు. అసత్యాన్ని సత్యంగా, సత్యాన్ని అసత్యంగా మార్చాలనుకునే వారు - క్రూరత్వం కలిగినవారు.
23. హింసతో మార్పు తాత్కాలికం.
సత్యంతో మార్పు శాశ్వతం.
24. నిజాలు అబద్దాలు కావచ్చు, అబద్దాలు నిజాలు కావచ్చు.
కాని సత్యం అసత్యం కాదు, అసత్యం సత్యం కాదు.
25. నిజాలు, అబద్దాలు మారేవి. సత్యాలు, అసత్యాలు మారనివి.

26. కనిపించేవన్నీ నిజాలే, కానీ కనిపించేవన్నీ సత్యాలు కావు.

27. సత్యం, అసత్యం శాశ్వతమైనవి.
నిజం, అబద్ధం అశాశ్వతమైనవి.

28. ఇప్పుడు మాత్రమే ఉండేది – నిజం.
ఎప్పటికీ ఉండేది – సత్యం.

29. నిజం – తాత్కాలికం, సత్యం – శాశ్వతం.

30. సత్యానికి సాక్ష్యం అవసరం లేదు కానీ అబద్దానికి సాక్ష్యం అవసరం.

31. సత్యానికి సత్యమే సమాధానం, అనేక సమాధానాలు ఉండవు.

32. సత్యం శాశ్వతమైనది, పవిత్రమైనది, బలమైనది, శక్తివంతమైనది.

33. దేవుని ఆలోచన – జ్ఞానం.

34. విజ్ఞానం మనుషులది, జ్ఞానం దేవునిది.
విజ్ఞానం మారేది, జ్ఞానం మారనిది.

35. దేవుడు నీకు తెలియజేస్తే – జ్ఞానం
నీవు మాత్రమే తెలుసుకుంటే – లోక జ్ఞానం

36. జ్ఞానం మార్పులకు మూలం అవుతుంది, అంతేకానీ జ్ఞానం మారదు.

37. దేవుని వలన, ఆత్మ వలన జ్ఞానం లభిస్తుంది.

38. జ్ఞానం అంటే –
   1. నిన్ను నీవు తెలుసుకొనేది.
   2. నీకై నీవు తెలుసుకొనేది.

39. నీకు జ్ఞానం వాక్యాల ద్వారా తెలుస్తుంది, ఆత్మద్వారా, దేవుని ద్వారా, శ్రమల ద్వారా లభిస్తుంది.

40. జ్ఞానం సంపాదించడానికి మార్గం దేవుని యందు భయం కలిగి ఉండటం, దేవునితో సంబంధం కలిగి ఉండటం.

41. మనిషిలో కలిగే ఆలోచనలు రెండు రకాలు -

1. జ్ఞానంతో కూడిన ఆలోచనలు.

2. తెలివితో  కూడిన ఆలోచనలు.

42. తెలివి రెండు రకాలు -

1. అజ్ఞానంతో కూడిన తెలివి. 2. జ్ఞానంతో కూడిన తెలివి.

43. తెలివి - తాత్కాలికం, జ్ఞానం - శాశ్వతం.

44. తెలివితో మార్పు - తాత్కాలికం, జ్ఞానంతో మార్పు - విప్లవాత్మకం.

45. కలిగి ఉన్న వారు లేని వారికి ఇవ్వడమే ధర్మం, అవి ధనమైనా, బలమైనా, జ్ఞానమైనా, ధైర్యమైనా, ఆదరణ అయినా.

46. దైవత్వం, మానవత్వం లేని వారు ధర్మాన్ని పాటించలేరు.

47. జీవన సిద్ధాంతాలు రెండు రకాలు -

1. దైవ సిద్ధాంతం.

2. కర్మ సిద్ధాంతం.

48. దేవునికి చెందినవారి జీవితం దైవసిద్ధాంతంపై ఆధారపడి ఉంటుంది. దేవుని కలిగిలేనివారి జీవితం కర్మ సిద్ధాంతంపై ఆధారపడి ఉంటుంది.

49. ఒకరి అర్హతలను బట్టి, వారు చేసిన కార్యాలను బట్టి వాటి యొక్క ఫలితాలను వారు అనుభవించడమే - కర్మ సిద్ధాంతం.

50. ఒకరి అర్హతను బట్టి కాక, వారు చేసిన కార్యాలను బట్టి కాక దేవుని కృపను బట్టి వారు ఫలితాలను అనుభవించడమే - దైవ సిద్ధాంతం.

51. ఆహారం, దుస్తులు, నివాసం, శృంగారం ఇవి వ్యక్తిగత విషయాలు, ఇవి శరీరానికి, సంస్కృతికి సంబంధించినవి - ఇవి మారేవి.

52. ప్రేమ, సత్యం, విశ్వాసం, యదార్థత, ధర్మం ఇవి ఆత్మకు, దైవ మార్గానికి సంబంధించినవి - ఇవి మారనివి.

53. దేవుని కలిగి ఉన్న వారి వద్ద శరీర విషయాలు, ఆత్మీయ విషయాలు రెండూ ఉంటాయి. దేవుని కలిగిలేని వారి వద్ద శరీర విషయాలు మాత్రమే ఉంటాయి.

54. దేవుని సంబంధులు శరీర విషయాల కంటే ఆత్మీయ విషయాలకు విలువను, ప్రాధాన్యతను ఇస్తారు.

55. దేవుని తెలుసుకున్న వారు ఆత్మీయ విషయాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తారు. దేవుని తెలుసుకోనివారు శరీర విషయాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తారు.

56. మనుషులలో ఉన్న రెండు రకాలు –

1. దేవుని తెలుసుకున్నవారు
2. దేవుని తెలుసుకోనివారు

57. దేవునికి దూరమైన వారు –

1. తమను తాము హెచ్చించుకుంటారు.
2. భ్రష్టత్వం కలిగి ఉంటారు.
3. విచ్చలవిడి సుఖభోగాలు కలిగి ఉంటారు.
4. అక్రమము కలిగి ఉంటారు.
5. క్రూరత్వం కలిగి ఉంటారు.

58. దేవుని కలిగినవారు –

1. తమను తాము తగ్గించుకుంటారు.
2. తమను తాము సరిచేసుకుంటారు.
3. ఆనందం కలిగి ఉంటారు, పరిమితులలో ఉంటారు.
4. క్రమము కలిగి ఉంటారు.
5. శాంతి, స్వేచ్ఛలను కలిగి ఉంటారు.

## 2. పూజలు, ప్రార్థనలు, ఆరాధన, భక్తులు, మార్గం

59. నీవు దేవుని పూజించాలనుకొన్నప్పుడు ముందు దేవుని గురించి తెలుసుకో.

60. నీవు పూజించే ఆరాధించే దేవుని గురించి నీవు తప్పనిసరిగా తెలుసుకోవలసినవి –

    1. నీ కంటే పరిశుద్ధుడై ఉండాలి.
    2. జీవిస్తున్నవాడై ఉండాలి.
    3. నీ మొరను ఆలకించేవాడై ఉండాలి.
    4. నీ ప్రార్థనకు సమాధానం ఇచ్చేవాడై ఉండాలి.

61. దేవుని పూజించే వారంతా యథార్థవంతులు, నీతిమంతులు, పవిత్రులు కారు. దేవుని యందు భయం కలిగినవారు యథార్థవంతులు. దేవునికి ఇష్టమైన వారు నీతిమంతులు. సత్యాన్ని పాటించేవారు పవిత్రులు.

62. పూజలు, ప్రార్థనలు చేస్తే తృప్తి కలిగేది దేవునికి కాదు, నీకు. దేవుని ఆజ్ఞలు పాటిస్తే తృప్తి కలిగేది దేవునికి, శ్రమలు, ఆశీర్వాదాలు, దీవెనలు కలిగిదే నీకు.

63. ప్రార్థన అనేది కేవలం మాటలకు మాత్రమే సంబంధించినది కాదు. హృదయం, వాక్కు, క్రియ మూడు కలిసినదే పరిపూర్ణమైన ప్రార్థన.

64. ఆత్మతో, సత్యముతో చేసే ప్రార్థన దేవునికి చేరుతుంది.

65. ప్రజలు మెప్పు కోరేవారు బహిరంగ ప్రార్థనలు చేస్తారు. దేవుని మెప్పు కోరేవారు ఏకాంతంగా ప్రార్థన చేస్తారు.

66. ప్రార్థన రెండు రకాలు –

    1. అడిగే ప్రార్థన    2. వినే ప్రార్థన

67. దేవుని ప్రజలు తమ శత్రువుల కొరకు ఎలా ప్రార్థన చెయ్యాలి అంటే –

1. వారు మారుమనస్సు పొందాలని
2. వారు చేసే కీడు నుంచి తప్పించాలని
3. వారి కంటే పై స్థాయిలో ఉంచాలని

68. నీవు నిజంగా దేవుని ఆరాధించటం అంటే దేవుని ఆజ్ఞలను పాటించడం, అంతేకానీ దేవుని పొగడటం కాదు.

69. మనుషులు చేసే ఆరాధనలు రెండు రకాలు –

1. దేవుని మీద ఆధారపడి ఆత్మతో, సత్యముతో చేసే ఆరాధన.
2. స్వబుద్ధి మీద ఆధారపడి శరీరముతో, మనసుతో చేసే ఆరాధన.

70. కనిపించే శరీరం, దుస్తులు, అలంకారాలు, వస్తువులతో చేసే ప్రార్థనలకు, ఆరాధనలకు వాటిని చూసే మనుషుల నుండి మెప్పు, ఫలితం లభిస్తుంది.

71. కనిపించని ఆత్మ, ప్రేమ, సత్యం, నిజాయితీలతో చేసే ప్రార్థనలకు, ఆరాధనలకు వాటికి స్పందించే దేవుని నుండి మెప్పు, ఫలితం లభిస్తుంది.

72. ఒకరు దేవుని ఆరాధించగానే దేవునికి చెందినవారు అయిపోరు. దేవునికి ఇష్టమైన వారుగా మారడానికి సమస్తాన్ని అప్పగించిన వారే దేవునికి చెందినవారు అవుతారు.

73. దైవత్వం అనేది ఒక వ్యక్తి తాను పొందాలనుకుంటే వచ్చేది కాదు, దైవత్వం అనేది దేవుడు ఇష్టపడి ఒక వ్యక్తికి ఇచ్చేది.

74. భక్తులలో ఉన్న రెండు రకాలు –

1. దేవుడు కోరుకున్న భక్తులు 2. దేవుని కోరుకునే భక్తులు

75. దేవుడు కోరుకున్న భక్తులను దేవుడు అదుపు చేయడానికి ప్రయత్నిస్తాడు. దేవుని కోరుకునే భక్తులు దేవుని నిర్ణయించడానికి మరియు అదుపు చేయడానికి ప్రయత్నిస్తారు.

76. ఒక వ్యక్తి దైవ భక్తుడిగా, దైవ సేవకుడిగా, దైవ జనుడిగా, దేవుని కుమారుడిగా మారగలడు కానీ దేవునిగా మారలేడు.

77. వేషధారులకు దేవుని నుండి ఫలితం లభించదు.

78. వేషధారణతో మనుషుల మెప్పు పొందవచ్చు. కాని దేవుని మెప్పు పొందలేవు.

79. కనిపించే మనుషుల మెప్పు కోరి చేసే పనులకు కనిపించని దేవుని నుండి ఫలితం లభించదు.

80. మనుషుల మెప్పు కోరి చేసే పనులకు మనుషుల నుండి మెప్పు, ఫలితం లభిస్తుంది. దేవునికి, దేవుని ఆజ్ఞలకు లోబడి చేసే కార్యాలకు దేవుని నుండి మెప్పు, ఫలితం లభిస్తుంది.

81. ఒక వ్యక్తి తన హృదయాన్ని దేవునికి అర్పించకుండా అతను దేవునికి ఇచ్చేవి ఏవీ కూడా అంగీకరించబడవు. దేవుని దృష్టిలో అతనికి, అతను ఇచ్చిన వాటికి విలువ ఉండదు.

82. మనస్సాక్షి లేని వారికి, వారి ప్రార్థనలకు, మొక్కుబడులకు, బాధలకు, సంతోషాలకు దేవుని దృష్టిలో విలువ ఉండదు.

83. దేవునికి ఇచ్చినా కానీ వాటి యొక్క ఫలితం దక్కక పోవడానికి కారణం.

   1. ఇతరులు చూడాలని ఇవ్వడం.
   2. ఆశించి ఇవ్వడం.
   3. సణుగుకుంటూ ఇవ్వడం.

84. నీవు చేసే ప్రార్థనలు, ఆరాధనలు తెలియవలసినది దేవునికి అంతేకాని ప్రజలకు కాదు.

**You've Just Finished your Free Sample**

**Enjoyed the preview?**

**Buy: http://www.ebooks2go.com**